## ఆక్వా రంగం సాంకేతికతను అందిపుచ్చుకోవటం అభినందనీయం

**విశాలాంధ్ర -కొవ్వూరు** : ఆక్వా పరిశ్రమల రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుని తమదైన శైలిలో అభివృద్ధి చేస్తూ అనేక మంది యువతకు ఉపాధిని కల్పించటమే కాకుండా విద్యారంగంలో ఎ .బి. ఎన్ పి ఆర్ ఆర్ కళాశాల ఛైర్మెన్‌గా ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ, అనేక పాఠశాలలకు, స్వచ్ఛంద సంస్థలకు ఆర్‌ఓ ప్లాంట్స్ ను ఏర్పరచి పెద్దల, పిల్లల దాహార్తిని తీరుస్తూ,అనేక ఆసుపత్రులకు విరాళములు అందిస్తున్న అవంతి అధినేత, ఎ .బి. ఎన్ పి ఆర్ ఆర్ కళాశాల ఛైర్మెన్ డాక్టర్ అల్లూరి ఇంద్ర కుమార్ ఆంధ్ర యూనివర్సిటీ పరిశ్రమలు, శాస్త్ర రంగంలో గౌరవ డాక్టరేట్ ఇవ్వటం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నందిగం వెంకట సుబ్బరావు అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, కొవ్వూరు అవంతి ఫీడ్స్ వివిధ విభాగముల అధిపతుల సమక్షంలో డాక్టర్ అల్లూరి ఇంద్ర కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవంతి డైరెక్టర్ శ్రీ అల్లూరి వెంకట్ సంజీవ్, జి ఎం మెటీరియల్ శ్రీ కె వి రాజు కళాశాల పి జి డైరెక్టర్ డాక్టర్ సి హెచ్ చలపతి రావు, వైస్ ప్రిన్సిపాల్ డా. రమేష్, తదితరులు, కళాశాల విద్యార్థులు ఇంద్ర కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పల్లపులంక నుంచి జనచైతన్య యాత్ర

**విశాలాంధ్ర - కపిలేశ్వరపురం** : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వర పురం మండలం, అద్దంకివారిలంక శివారు పల్లపులంక నుండి 10వ రోజు "జన చైతన్య యాత్రను" వేగుళ్ళ అనిత ప్రారంభించారు. ముందుగా లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని యాత్రను ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ సిద్ధాంతాలను, యాత్ర ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించారు. మార్పు కోసం రానున్న ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి వేగుళ్ళ లీలాకృష్ణని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గోళ్ళకూటి త్రిమూర్తులు, కొనమూరి మూర్తి, కవల రాజు, నల్లం నాగేశ్వరరావు, పోలబత్తుల పళ్లంరాజు, పోలబత్తుల ఫణి, నాతి గవరయ్య, వందే వరహాలు, పాము దుర్గరావు, మాలక శివ, కుసుమ శ్రీనుబాబు, గోరు దుర్గరావు, కప్పుల ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయపాత్ర మరిన్ని ఉన్నత పదవులు పొందాలి

**విశాలాంధ్ర - కొవ్వూరు** : కొవ్వూరు శ్రీ రామ సొసైటి ఛైర్మన్, 15వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఆక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర జన్మదిన వేడుకలకు రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్షయపాత్ర జన్మదిన వేడుకలను కొవ్వూరు పట్టణంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పలు సేవాకార్యక్రమాలను హెూంమంత్రి ప్రారంభించారు. ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనం, మూడు చక్రాల బండి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర మంచి విద్యావేత్తయే కాక మంచి మానవతావాది అని, సేవా గుణం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. దేవుని చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని హెూంమంత్రి ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బాల వెంకట్

**విశాలాంధ్ర-దేవరపల్లి** : దొమ్మేరులో జరిగిన సపక్ తక్రా అండర్ 17 విభాగంలో దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థి ఎస్. సాయి బాల వెంకట్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సాయి బాల వెంకట్‌ను భాష్యం స్కూల్ జోనల్ ఇన్‌చార్జి సత్యనారాయణ ,ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపాల్ షబానా, వ్యాయామ ఉపాధ్యాయుడు జె. ప్రసాద్ అభినందించారు.

## శరీర సౌష్టవానికి క్రీడలు దోహదం

**విశాలాంధ్ర-దేవరపల్లి:** క్రీడలు మానసిక విల్లాసానికి శరీర సౌష్టవానికి ఎంతో దోహదపడ తాయని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్ 14 అండర్ 17 బాల బాలికల ఫుట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం బి. శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రతి విద్యార్థి రాణించాలని అన్నారు. ఉత్తమ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు నవంబర్ 4, 5, 6 తేదీలలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. దేవరపల్లి హై స్కూల్ పి ఈ టి ఓరుగంటి నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల నుండి ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనటానికి 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. క్రీడాకారులను నాలుగు టీంలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ స్థాయిలో దక్షిణాఫ్రికాలో జరిగిన టెన్నికాయిట్టి పోటీలలో బంగారు పతకం సాధించిన జి. హేమమాధురిని ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వర్ణలత, హై స్కూల్ హెచ్ఎం బి. శ్రీలక్ష్మి. రామన్నపాలెం హైస్కూల్ హెచ్ఎం పేరం రవీంద్ర, పీఈటీలు ఓరుగంటి రామకృష్ణంరాజు ఓరుగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యత సాధించి జీవితంలో స్థిరపడాలి

**విశాలాంధ్ర - జగ్గంపేట :** చక్కటి వృత్తి నైపుణ్యత సాధించి జీవితంలో స్థిరపడాలని జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కార్యదర్శి రఘురామ్ సూచించారు. జగ్గంపేట ప్రభుత్వ ఐటిఐ కళాశాల 2021-2023 విద్యా సంవత్సరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు జగ్గంపేట మండల ప్రజా పరిషత్‌లో గురువారం ఆయన సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వారి కాళ్ళ మీద వారు నిలబడటానికి ఈ వృత్తి విద్యా కోర్సులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు చక్కగా ఉన్నత చదువులు చదువుకొని వారి కళ్ళ మీద వారు నిలబడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు స్థలం కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ 9, ఎలక్ట్రికల్ 17, ఫిట్టర్ 17 మొత్తం 43 మందికి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యల్‌ఆర్‌ఆర్ కృష్ణ, జి. లోవరాజు, జె. సునీల్ కుమార్, యస్ సౌజన్య, పి. సబిత, వైసీపీ నాయకులు కీలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

## ఉత్తమ సేవలకు సత్కారం

**విశాలాంధ్ర - కాకినాడ** : కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు కీలకమని, దేశంలోనే కాకినాడ నగరాన్ని రెండో స్థానంలో నిలిపిన పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు అన్నారు. గురువారం కాకినాడ పిఠాపురంలో రోడ్డులోని మేవా ఫంక్షన్ హాల్లో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో కాకినాడ స్మార్ట్ సిటీ పారిశుద్ధ్యం విభాగంలో దేశంలో రెండవ స్థానం పొందిన సందర్భంగా సంబంధిత అధికారులకు, పారిశుద్ధ్య కార్మికులకు గురువారం అభినందన కార్యక్రమం జరిగింది. మూమ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కాకినాడ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హలీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. నగర ప్రజలు కూడా చెత్తను రోడ్డు పై వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అందించాలని సూచించారు. ప్రతి నెలా సకాలంలో యూజర్ చార్జీలు చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు. మూమ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అధ్యక్షులు మొహమ్మద్ హలీం మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కొంత మంది ఉత్తమ అధికారులకు, 50 మంది ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సత్కరించినట్టు తెలిపారు. అనంతరం స్మార్ట్ సిటీలో కాకినాడ కార్పోరేషన్‌కు రెండో స్థానం దక్కడం పట్ల కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావును మూమ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరిం చారు. అనంతరం శానిటరీ సూపర్వైజర్ జిలానీ, పలువురు శానిటరీ ఇన్స్పెక్టర్లును కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. నగరంలోని 50 డివిజన్లకు చెందిన పలువురు పారిశుద్ధ్య కార్మికులను కూడా కమిషనర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బిసి ముస్లిం, క్రైస్తవ సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు భద్రం మాస్టార్, ఎంపిజె రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు రవి, కార్యదర్శి అబ్దుల్లా, ఉపాధ్యక్షులు ఇమామ్ మొహియుద్దీన్, కాజా మొహిద్దీన్, కోశాధికారి ఎస్ఎం బాషా, జాయింట్ సెక్రటరీ శామ్యూల్, లలితదేవి, మంగ, సహస్రరా, రామిజాన్నిసా, కలీం, అల్లావుద్దీన్, వెంకటలక్ష్మి, గిరిజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది విద్యార్థులకు అస్వస్థత

### తక్షణమే వైద్యసేవలు అందించిన వైద్యులు

**విశాలాంధ్ర - పి గన్నవరం** : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం మండలం కే ముంజవరం జడ్పీ హైస్కూల్లో ఎనిమిది మంది విద్యార్థులు గురువారం మధ్యాహ్నం అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది వారి వాహనాలపై ద్విచక్ర వాహనాలపై గన్నవరం సిహెచ్సికి తరలించారు. వైజాగ్ సురేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య సేవలు అందించారు. పాఠశాలకు ఒక విద్యార్థి బాడీ స్ప్రే కొట్టుకుని రావడంతో ఆ వాసనకు ఈ ఎనిమిది మంది విద్యార్థులు కళ్ళు తిరిగినట్లుగా అనిపించడంతో అస్వస్థతకు గురయ్యారని వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకువచ్చినట్టు వైద్యాధికారి సురేంద్ర, తహసిల్దారు జి. రాగూర్ తెలిపారు. విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారని ఏ మాత్రం భయపడవలసిన అవసరం లేదని అన్నారు. మిగతా ముగ్గురు విద్యార్థులు చికిత్స పొందుతున్నారని వారు కూడా త్వరగానే కోలుకొని ఇంటికి చేరుకుంటారని వారు తెలిపారు. జరిగిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ ఎహెూంట్ శుక్ల వైద్యాధికారితో ఫోన్లో మాట్లాడారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో డిఈఓ ఎం. కమల కుమారి, ఎంఈఓ కె. హెలిన, డిప్యూటీ తహసిల్దార్ బి. గోపాలకృష్ణ, సర్పంచ్ శృంగవరపు లక్ష్మణరావు, సెక్రెటరీ బివివి సత్యనారాయణ ఉన్నారు.

## అనధికార మద్యం దుకాణంపై ఫిర్యాదు

**విశాలాంధ్ర - అనపర్తి/రంగంపేట** : నియోజకవర్గ కేంద్రం అనపర్తిలో నాలుగున్నరేళ్ళుగా అనధికారికంగా మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రంగంపేట ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో అనధికార మద్యం దుకాణం పై చర్యలు తీసుకోవాలని రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. అనంతరం నల్లమిల్లి విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ- రాజమండ్రి కెనాల్ రోడ్డు అనపర్తిలో ప్రభుత్వ మద్యం దుకాణం పక్కనే 365 రోజులు 24 గంటలు అనధికార దుకాణంలో మద్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు. పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి దగ్గర్లో అనధికార మద్యం షాపు ఉన్నప్పటికీ పోలీసులు కన్నెత్తి కూడా చూడరని రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఎవరైనా సామా న్యుల దగ్గర నాలుగు మద్యం సీసాలు దొరికితే కేసులు నమోదు చేసి జైలు పాలు చేస్తారని నల్లమిల్లి పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖకు నెలకు రూ.2 లక్షలు లంచాలు ఇస్తున్నానని దుకాణ యజమాని చెబుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఆ మద్యం దుకాణదారుడు గురించి ప్రజలు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు క్షుణ్ణంగా తెలిసిందేనని కానీ అధికారుల అండదండలతో నిర్వాహకుడు ఎటువంటి బెదురు లేకుండా అనధికారికంగా పోలీస్ స్టేషన్ సమీపంలోనే మద్యం దుకాణం నిర్వహిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నట్టు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఫిర్యాదు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వేడుకగా కేసీబీఎస్ వందేళ్ళ సంబరాలు

### పురోభివృద్ధికి సహకరించిన వారికి సత్కారం

**విశాలాంధ్ర-కాకినాడ** : ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కెసిబిఎస్) వందేళ్ళ సంబరాలను అత్యంత వేడుకగా నిర్వహించారు. సంస్థ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవాన్ని స్థానిక సూర్య కళామందిరంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. కేసీబీఎస్ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కేసిబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కోసూరి కృష్ణారావు, కోసూరి యదుసూర్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసిబిఎస్ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి స్వాగతోపన్యాసం చేస్తూ సహకార రంగంలో కొనసాగుతోన్న కేసిబిఎస్ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ వెన్నుదన్నుగా నిలిచిన సభ్యుల సహకారంతో వందేళ్ళ ప్రస్థానాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిందన్నారు. సంస్థ మరింత ప్రగతి సాధించేందుకు ఇదే సహకారాన్ని భవిష్యత్తులో కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మానికి తమిళనాడు మాజీ చీఫ్ సెక్రటరీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి. రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అతిథులుగా ఎంపీ వంగా గీత,, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి పళ్ళంరాజు, ఇన్‌కాంటాక్స్ రిటైర్డ్ చీఫ్ కమిషనర్ పివి రావు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ఆర్ మంగబాబు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. డిసీవో బికె దుర్గాప్రసాద్, జిల్లా సహకార ఆడిట్ అధికారి పిబిఎంఎం కుమార్, రామ్‌దాస్ కో-ఆపరేటివ్ శిక్షణా సంస్థ ప్రతినిధి ఆదిమూలం వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. వందేళ్ళ కేసిబిఎస్ ప్రస్థానంలో విశిష్ట సేవలు అందించిన గత పాలకవర్గ సభ్యులు, ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులతోపాటు, సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించిన, అందిస్తోన్న వివిధ వర్గాలను కూడా సముచిత సత్కారం చేశారు. వేడుకల్లో భాగంగా ప్రియా సిస్టర్స్ కర్ణాటక సంగీతం వీనుల విందుగా సాగి సభికులను విశేషంగా ఆకట్టుకుంది. సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీరరాజేంద్రకుమార్ వందన సమర్పణ చేస్తూ. భవిష్యత్తులో కేసిబిఎస్ కార్యకలాపాలను మరింత విస్తరించి ప్రజలకు చేరువగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివబాలయోగి, కోసూరి లక్ష్మీప్రసాదలావణ్య, ఇన్‌చార్జ్ మేనేజర్ చీమలకొండ గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడు దొరబాబును ఎమ్మెల్యేగా పంపించండి

### -సీఎం జగన్ మోహన్ రెడ్డి

**విశాలాంధ్ర - సామర్లకోట** : సామర్లకోటలో గురువారం జరిగిన సీఎం సభలో స్వయంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దొరబాబును ఆశీర్వదించి ఎమ్మెల్యేగా పంపించాలని కోరారు. గత 52 నెలలుగా తాను ఎలా అయితే కష్టపడి పనిచేస్తున్నానో అదే విధంగా నియోజక వర్గంలో దవులూరి దొరబాబు పనిచేస్తున్నాడని తెలిపారు. దత్తపుత్రుడులా గాజువాక, భీమవరంలో పోటీ చేసి ఓడిపోయి నియోజకవర్గాలను వదిలేయలేదని పవన్ పై పరోక్షంగా విమర్శలు చేస్తూ, దొరబాబును నాయకుడు అంటే ఇలా ఉండాలని రాబోయే ఎన్నికల్లో దొరబాబును ఆశీర్వదించాలని ఎమ్మెల్యేగా పంపించాలని సీఎం జగన్ అనడంతో సభా ప్రాంగణం ఒక్కసారిగా చప్పట్లతోనూ కేరింతలతో నిండిపోయింది. ఇప్పటివరకు సభా వేదికలపై ఏ ఎమ్మెల్యేలు ప్రకటించకపోయినప్పటికీ సామర్లకోటలో మాత్రం దవులూరి దొరబాబును సీఎం జగన్ ఈ విధంగా అనడంతో రాష్ట్రస్థాయి నాయకులు సైతం ఆశ్చర్యచకితులయ్యారు. పెద్దాపురం నియోజకవర్గ ప్రజలు మాత్రం గత నాలుగు సంవత్సరాలుగా దొరబాబు కష్టపడిన దానికి ఫలితం దక్కిందని అనుకుంటున్నారు.

## ప్రజారోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష

**విశాలాంధ్ర - ఆత్రేయపురం** : మండల కేంద్రం ర్యాలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిడిఓ నాతి బుజ్జి, డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కొడ మంచిలి లక్ష్మి అధ్యక్ష తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బోణం సాయిబాబా, ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ ఛైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, యంపిటిసి సభ్యులు బందెల రాజేశ్వరి, సమయమంతుల సతీ అనసూయ, కుంచే సత్యవతి కో-ఆప్షన్ మెంబర్ పల్నాటి సామ్యూల్ రెడ్డి జయ పాల్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. డాక్టర్ మగ్బూల్, డా క్టర్ రామ సౌజన్య, డాక్టర్ ఫాతిమా వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో భాగంగా ఉచితంగా ఈసీజీ, 11 రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, 105 రకాల మందులను పంపిణీ చేసారు. తొమ్మిది మందికి కళ్లజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బోణం సాయిబాబా మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటినీ, జల్లెడ పట్టి, ఏ ఇంట్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ డైరెక్టర్, కప్పల శ్రీధర్, వ్యవసాయ కమిటీ ఛైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కౌలు రైతులకు దత్తపుత్రుడు

**విశాలాంధ్ర - కాకినాడ** : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహి త్యంగా ఉన్నాయని, వీటిని జన సైనికులుగా తీవ్రంగా ఖండిస్తున్నా మని పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్, కాకినాడ నగర అధ్యక్షుడు తోట సుధీర్ అన్నారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం జగన్ పేర్కొన్నట్లు సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు, కౌలు రైతులకు సొంత నగదును అందించిన పవన్ కళ్యాణ్ వారికి దత్తపుత్రుడేనని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చి రాజకీయ విమర్శలు చేయడం తగదన్నారు. జగన్కు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఇళ్ళు లేవా అని ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కుటుంబం, వ్యక్తులు పట్ల తమకు గౌరవం ఉందని, రాజకీయ విమర్శల్లో కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకురావడం చేతకాని తనమేనన్నారు. కుల రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం-జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెప్పారు. 175 సీట్లలో తెలుగుదేశం జనసేన పోటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడబాల సత్యనారాయణ, వాసిరెడ్డి శివ, అట్ల సత్యనారాయణ, మావులూరి రాగిణి, మావులూరి సురేష్, చీకట్ల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, అగ్రహారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు

**విశాలాంధ్ర -గండేపల్లి** : అనపర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఆదిత్యా విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోట వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# విశాలాంధ్ర గోదావరి జిల్లా

### కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు కేంద్రాలు ప్రారంభం

**విశాలాంధ్ర - సీతానగరం:** ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలుకు ముందుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. మండలంలో చినకొండేపూడి, మీర్తిపాడు, కాటవర, పురుషోత్తపట్న గ్రామాల్లో ఆర్‌బీ కెల పరిధిలో గురువారం ఖరీఫ్ వరి పంట కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ పి. కృష్ణారావు, ఆర్ బి కె ఛైర్మెన్ వలవల వెంకటరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ ఏడాది ముందుగానే ప్రారంభిస్తుందని అన్నారు. రైతులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సూర్య రమేష్, వైఎస్సార్సీపీ కో కన్వీనర్ కరుటూరి హరిబాబు, సొసైటీ అధ్యక్షుడు రామచంద్రం, ఆర్ఐ లక్ష్మి దేవి, సర్పంచ్లు, విఏఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకళ, ఆటల పోటీలలో గుమ్మళ్ళదొడ్డి విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-గోకవరం:** ఈనెల ఎనిమిదో తేదీన అమలాపురం లోనూ,అనపర్తి లోనూ జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రకళ , ఆటల పోటీలలో గుమ్మళ్ళదొడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె. లక్ష్మీకాంతం తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ పీ చిన్ని మాట్లాడుతూ చిత్రకళ పోటీలలో రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకున్న చిన్నారి దాడి దుర్గాదేవిని, ఆటల పోటీలలో రాష్ట్ర స్థాయి అండర్ 17 విభాగంలో వి. విజయ్‌ను అభినందిస్తూ తర్ఫీదు ఇచ్చిన చిత్రకళ ఉపాధ్యాయిని దర్శిపూడి వీవీ శ్రీదేవిని,వ్యాయామ ఉపాధ్యాయులు సాత్నబోయిన ఎస్వీ జగదీష్ లను ప్రశంసించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన చైర్మన్ పీ చిన్ని మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేసి తగు సలహాలు,సూచనలు ఇచ్చారు.

## పంటలకు పుష్కర నీరు ఇస్తారా ?

**విశాలాంధ్ర - గండేపల్లి :** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ఉన్న తోట వెంకటాచలం పుష్కర ఎత్తి పోతల పథకాన్ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి పాటంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలవకుండా, మెట్ట ప్రాంత ప్రజలు పంటలు పండించడం కోసం వర్షాధారం మీదే ఆధార పడకుండా, వారికి సాగు నీరు అందించే సదుద్దేశంతో దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పుష్కర ఎత్తి పోతల పథకాన్ని వారి తనయుడు నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేస్తూ, రైతుల పొట్ట కొడుతున్నారని అన్నారు. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన 2వ దశ పుష్కర ఎత్తి పోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని సుమారు 28 వేల ఎకరాల ఆయకట్టు ఆధారపడి ఉందని అన్నారు. అలాంటిది ఈ ఎత్తి పోతల పథకం ద్వారా వచ్చే సాగు నీటి మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతులందరూ సరైన సమయానికి పొలాలకు నీరందక గత మూడు సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పుష్కర ఎత్తి పోతల పథకం క్రింద ఉన్న ఆయకట్టులోని ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల నష్ట పరిహారం అందివ్వాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.

## రైతులకు మోటార్లు పంపిణీ

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** వైఎస్సార్ జలకళ పథకం లో భాగంగా తాళ్ళపూడి మండలానికి చెందిన ఇద్దరు రైతులకు మోటర్లను హెూం మంత్రి వనిత అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతగా 23 మందికి మంజూరు అయ్యాయని తెలిపారు. తాళ్ళపూడి మండలం పెద్దేవం, టి. మెట్ట సచివాలయాల పరిధి లోని రైతులకు మంజూరు చేశామని డ్వామా పిడి జగదాంబ పేర్కొన్నారు. సొంతగా పొలం లో కరెంట్ కనెక్షన్ ఉన్న వారికి ఉచితంగా మోటార్ కనెక్షన్ అందచేసారు. ఆర్డీవో మల్లిబాబు, ట్రైనీ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, తదితరులున్నారు.

## పేదలకు ఉచితంగా కార్పొరేట్‌కు మించిన వైద్యం

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమే పేద ప్రజలకు జగనన్న సురక్ష ద్వారా కార్పొరేట్ స్థాయి కంటే మించిన వైద్యాన్ని అంద చేస్తు న్నామని రాష్ట్ర హెూం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. తాళ్ళపూడి సచివాలయం1 పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వనిత మాట్లాడుతూ, అన్ని రకముల వైద్య విభాగాలను గ్రామాలకే రప్పించి వైద్య సేవలు అందించి ఆపై ఉచితంగా మందులు అందచేస్తున్నామని తెలిపారు. వైద్య పరీక్షలు పొందిన కొందరితో మంత్రి మాట్లాడి వారి తో ఆనందాన్ని పంచుకున్నారు. ఒక్క వైద్యంతోనే కాక విద్య పరంగా కూడా తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు, వసతులు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ నాయక్, దుర్గాభవాని, వైద్య సిబ్బంది, ఎంపీడీఓ రమణ, తహసీల్దార్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**విశాలాంధ్ర - రాజానగరం :** గతకొంత కాలంగా తలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడి తనువు చాలించింది. ఈ సంఘటనకు సంబంధించి బొమ్మూరు స్టేషన్ ఎస్ఐ కె.జగన్మోహన్ గురువారం తెలిపిన వివరాలు ప్రకారం విశాఖపట్నం సమీపంలోని త్రినాథపురం గ్రామానికి చెందిన గురువల్లి రాజశ్రీ(19) రాజానగరం మండలంలోని నన్నయ విశ్వవిద్యాలయం సమీపంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడో ఏడాది చదువుతోందన్నారు.తోటి విద్యార్థినులు మరో ఇద్దరితో కలిసి దివాన్ చెరువు గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటూ రోజూ కళాశాలకు వెళ్లివస్తుందన్నారు. ఈ నెల 11వ తేదీన గదిలో ఉంటున్న మరో ఇద్దరు స్నేహితులు కళాశాలకు వెళ్లగా రాజశ్రీ మాత్రం ఒంటరిగా గదిలోనే ఉండిపోయిందన్నారు. కళాశాల ముగిసిన తరువాత సహచర విద్యార్థినులు వచ్చేసరికి తన స్నేహితురాలు రాజశ్రీ గదిలో ఉన్న ఫ్యానుకు ఉరేసుకుని ఉండడంతో నిర్ఘాంతపోయి, బొమ్మూరు పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. గదిలో యువతి రాసిన లేఖను స్వాధీనం చేసుకున్నమని, అందులో తన తల్లి పడుతున్న కష్టాన్ని చూడలేకపోతు న్నానని, తమ్ముడు నువ్వు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రుల్ని బాగా చూసుకోవాలని, తాను అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసి ఉందన్నారు. యువతి తల్లికి సమాచారం ఇచ్చామని, ఆమె ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు. పంచనామా అనంతరం పోస్టుమార్టంకు మృతదేహాన్ని తరలించినట్లు చెప్పారు.అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

## వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులందరికీ 100 శాతంగ్రాస్ సాలరీ పునరుద్ధరించాలని రాష్ట్ర కన్వీనర్ విజయవర్ధన్ బట్టు డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.నాగేశ్వరరావును కలసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మీడియాతో మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ స్త్రీ పురుష ,ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 ,ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2, ఆప్తమిక్ ఆఫీసర్లకు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తు వారికి వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 167 ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హుల జాబితాను తయారుచేసి కోల్పోయిన ఆర్థిక ప్రయోజనాలు పునరుద్ధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం సభాపతి, మీసాల మురళీకృష్ణ, అయ్యప్ప, సింగరాజు, కాపా నాగరాజు, వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్యామలాంబ అమ్మవారి వారి దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎమెల్యే

విశాలాంధ్ర -కైకలూరు : పట్టణంలో వేంచేసియున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానంలో నెల 15వ అక్టోబర్ నుండి 24వ తేది వరకు జరగనున్న దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఈఓ ధర్మకర్తల మండలి వారు కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావును వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి శ్రీ చండి మహాయాగ సహిత శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల ఆహ్వాన పత్రికను అందచేసి ఈ నెల 15వ అక్టోబర్ నుండి 24వ అక్టోబర్ వరకు జరుగు పూజ కార్యక్రమాలను తెలియచేసి కర దీపికలను, గోడ పత్రికలను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ శేఖర్, ఆలయ చైర్మన్ గుర్రం రాంబాబు, రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ బూరుబోయిన మోహనరావు, కురేళ్ళ మురళి కృష్ణ, మద్దూరి ప్రసాద్ ఆటపాక ఉపసర్పంచ్ బావిశెట్టి పాము, మండవల్లి పిఏసిఎస్ అధ్యక్షులు బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని కోడే వీరమ్మ సేవా సమితి అధ్వర్యంలో జడ్డు బ్రహ్మాజీ వృద్ధుల ఆశ్రమంలో భోజనం అందించారు. సేవా సమితి అధ్యక్షులు కోడే యుగంధర్, సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోడే విజయలక్ష్మి మాట్లాడుతూ మూడు రోజులపాటు సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తున్నామని, వృద్ధులకు పేదలకు దుప్పట్లు, రగ్గులు, నూతన వస్త్రాలు, సోమేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నామని అన్నారు. 400 మందికి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం 100 మంది వృద్ధులకు భోజనాలు అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పేరిచర్ల సత్యనారాయణ రాజు, గంటా సుందర్ కుమార్, గాదిరాజు రామరాజు, స్వామి, శ్రీను, రవి, బొత్స ధర్మ, బుద్ధరాజు రామకృష్ణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదవాడి ఆరోగ్యానికి భరోసా

విశాలాంధ్ర-ఆకివీడు : జగనన్న ఆరోగ్య సురక్ష పేదవాడికి ఆరోగ్య భరోసా అని ఆకివీడు ఎంపీపీ కటారి జయలక్ష్మి, రూరల్ బ్యాంక్ చైర్మన్ కేశిరెడ్డి మురళి అన్నారు. గురువారం ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం పుట్టాడని అన్నారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ శివయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు నంద్యాల లక్ష్మి సీతారామయ్యలు మాట్లాడుతూ అనేక వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి 5 లక్షల వరకు పేదవాడి వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద భూషణ్, ఉప సర్పంచ్ జన్ను గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు మెంటే లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ ముద్దే కేశవ, దేవస్థానం చైర్మన్ నూకల సత్యనారాయణతోపాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మందపాటిని పరామర్శించిన మాగంటి బాబు

విశాలాంధ్ర-చాట్రాయి: పాము కాటుతో చనిపోయిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డిని మాజీ ఎంపీ మాగంటి బాబు పరామర్శించారు.మండల కేంద్రమైన చాట్రాయి గ్రామానికి చెందిన తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి సోదరుడు నరసింహారెడ్డిని పాముకాటు వేయడంతో మృతి చెందారు. విషయం తెలిసిన ఏలూరు ఎంపీ మాగంటి బాబు గురువారం ఫోన్ ద్వారా మందపాటి బసవరెడ్డిని పరామర్శించారు.చిన్నవయ్యస్సులో ఆయన మరణం తీరని లోటు అన్నారు. అదేవిధంగా మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు , వేణుగోపాల చారి,నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య, సమాచార హక్కు చట్టం రాష్ట్ర మాజీ కమిషనర్ లాం తాంతియాకుమారి, తదితర ప్రముఖులు ఫోన్ ద్వారా బసవరెడ్డిని పరామర్శించారు.

## ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామ సచివాలయంవద్ద ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బువ్వనపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని గురువారం ధర్నా చేశారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గవర సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలుఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలుకు రెండు పూటల పని విధానం రద్దు చేయాలని కార్మికులు పనిచేసే చోట టెంట్ లు త్రాగునీరు, మెడికల్ కిట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నా అనంతరం సచివాలయం కార్యదర్శి విజయ్ కుమార్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోసూరి శ్రీను, ఏటుకూరు సత్యనారాయణ, సంకు ధర్మయ్య, గుడ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు అమ్మరాదు

విశాలాంధ్ర -ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బొమ్మిడి హైస్కూల్ లో గురువారం ప్రహారీ క్లబ్‌లను ఏర్పాటు చేసారు. హై స్కూల్ హెచ్ఎం శ్రీదేవి అధ్వర్యంలో గ్రామంలో వివిధ షాపులను సందర్శించి ఏ విధమైన మాధక ద్రవ్యాలు, విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు అమ్మరాదని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుదే శ్రీనివాసరావు, శ్రీ పరందామరాజు , సురేష్ బాబు, సచివాలయ మహిళ పోలీసు కోనాల సుందరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ఏలూరు: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని నవజీవన బాల భవన్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు కోరారు. స్థానిక రామచంద్రరావు పేట లోని ఈదర సుబ్బమ్మ దేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు.ఈ అవగాహనా కార్యక్రమములో పాల్గొన్న శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దని, ఎటువంటి మత్తు పధార్థాలు తీసుకున్నా అవి ప్రాణాంతకమే అన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందనిన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు నవజీవన్ బాల భవన్ సంస్థ నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందన్నారు. జోనల్ కోఆర్డినేటర్ కె ప్రియాంక మాట్లాడుతూ మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారిని సన్మార్గంలో నడిపించాలని అన్నారు.విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి కుటుంబరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమములో జోనల్ కోఆర్డినేటర్స్ బి నెహేమియా, డి రజిత, యస్ జాకబ్ రాజు పాఠశాల ఉపాధ్యాయులు టి ప్రకాష్ రావు, కె పొట్టియ్య, పి కృష్ణ, మహిళా సంరక్షణ కార్యదర్శి సౌజన్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతి ఒక్కరు కదలాలి

విశాలాంధ్ర-చాట్రాయి: అప్రజాస్వామిక పద్దతిలో రాజ్యాంగ విరుద్ధంగా తెదేపా అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి 33 రోజులైందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కదలాలని నూజివీడు ఎఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు కోరారు. చంద్రబాబుని అరెస్ట్ చేసి 33 రోజులైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ దీని మీద ప్రత్యేక శ్రద్ధతో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు వ్యక్తిగత సమస్యగా చూడకూడదు అన్నారు. రానున్న రోజుల్లో దీని ప్రభావం మరింత ఉధృతమై సామాన్యులపై కూడా పడే అవకాశం ఉందన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంతటి దారుణమైన పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు.

## ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర-టి నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పేద కుటుంబాలకు వరం అని జంగారెడ్డిగూడెం డి ఎల్ పి ఓ ఎండి రజావుల్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తెల్లం గ్రామంలోని ఆర్‌సిఎం స్కూల్‌లో డాక్టర్ ఆర్ ఫణీంద్ర బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజావుల్లా మాట్లాడుతూ పేదలకు ఖరీదైన వైద్యం అందించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రకాల రక్త పరీక్షలు, ఏడు రకాల వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో నాలుగు వందల మందికి పైగా వైద్య పరీక్షలు 87 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 14 మందిని కంటి ఆపరేషన్స్ కోసం సిఫార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మంగా కుమారి, ఎంపిటిసి బండి సుబ్బారావు, డాక్టర్ ఆంజనేయులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మి, సిహెచ్ ఓ సిద్దు సొంగా, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే విజయవాడ జోన్ డిఆర్ఎం

విశాలాంధ్ర - పాలకొల్లు: దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ జోన్ డిఆర్ఎం నరేంద్ర ఆనంద్ పాటేల్ రైల్వే స్టేషన్ల పర్యవేక్షణ నిమిత్తం గురువారం పాలకొల్లు రైల్వే స్టేషన్ కు వచ్చారు. ఈసందర్భంగా డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. నరేంద్ర ఆనంద్ పాటేల్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు బిజెపి నాయకులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలే జగన్‌కు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-ఉండి: ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికలలో గెలిపిస్తాయని వైసిపి ఉండి ఇన్‌చార్జి పి వి ఎల్ నరసింహారాజు అన్నారు. ఉండి మండలం ఉండి జడ్పీ హై స్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉచితంగా వైద్యం అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రకాలుగా బురదజల్లే ప్రయత్నం చేసినప్పటికీ జగన్‌ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జడ్పీటీసి రణస్థుల కనకదుర్గ మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రైళ్లు, పాత రైళ్ల పునరుద్ధరణకు రైల్వే డిఆర్ఎంకు వినతిపత్రం

విశాలాంధ్ర -భీమవరం: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ ఎ.నరేంద్ర పాటిల్‌కు పలు కొత్త రైళ్లు, పాత రైళ్ల పునరుద్దరణ కోసం శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి వినతి పత్రాన్ని భీమవరంలో అందచేశారు. గురువారం భీమవరం విచ్చేసిన డిఆర్ఎం కు వినతి పత్రం ఇచ్చిన రంగసాయి మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి కాశీ వెళ్ళే రైలును నరసాపురం మీదుగా కాశీకి నడపాలని, భీమవరం నుంచి బెంగళూరుక రెండు రైళ్లు నడపాలని, అమరావతి ఎక్సుప్రెస్ ను త్వరలో ప్రారంభించాలని కోరారు. కాశీ ఎక్సుప్రెస్ ను రెండు రోజులకు ఒకసారి నడపాలని, భీమవరం- రాజమండ్రికి ప్యాసింజర్ రైలును పున నడపాలని కోరారు. డబ్లింగ్ లైన్ వేసి భీమవరం రైల్వే స్టేషన్ సుందరీకరణ చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి, గూడ్స్ రైళు ఎక్కువగా నడవడం వల్ల టౌన్ రైల్వే స్టేషన్లో ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని డిఆర్ఎం దృష్టికి రంసాయి తీసుకెళ్లారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: పట్టణంలోని 35వ వార్డు బాలికోన్నత పాఠశాల పక్కనే ఉన్న వేప చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి పట్టణ పోలీసులు వెళ్లారు. మృతుడు ఎఫ్ సిఐ కాలనీ రోడ్ నెంబర్ 4 లో నివాసం ఉంటున్న అంప సత్యనారాయణ(35)గా గుర్తించారు. మృతుడు సొంతూరు ప్రకాశరావు పాలెం.ఐదు సంవత్సరాల క్రితం తాడేపల్లిగూడెం పట్టణానికి బ్రతుకు దెరువు కోసం తాపీ పని నిమిత్తం వచ్చాడని బంధువులు తెలిపారు.మృతుడికి భార్య జ్యోతి, ఇద్దరు కుమారులు ఉన్నట్లు మృతుడు బావ కాకరపర్తి చంద్రరావు తెలిపారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు పిల్లలు అనారోగ్య పరిస్థితులు కారణంగా ఈ అఘాయిత్యానికి పాల్పడిఉంటాడని భావిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## చంద్రబాబు విడుదల కావాలని హోమం

విశాలాంధ్ర - జగ్గంపేట : టీడీపీ అధినేత చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులు గురువారం నవగ్రహ శాంతిహోమం నిర్వహించారు. జగ్గంపేట రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద యాగశాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవగ్రహ హోమాన్ని తొలిరోజు ప్రారంభించారు. చంద్రబాబు త్వరగా బయటకు రావాలని ఆయన గోత్ర నామాలతో శాస్త్ర యుక్తంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ దంపతులు, టిడిపి శ్రేణులు ఎస్వీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర -ముసునూరు: తమ కుమారుడు కనిపించడం లేదని మండలంలోని చింతలవల్లి గ్రామస్తులు ముసునూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముసునూరు మండలం చింతలవల్లి శివారు గోగులంపాడు గ్రామానికి చెందిన గంగుల సత్యనారాయణ కుమారుడు శ్రీనివాసరావు ఈ నెల ఒకటో తేదీన మూడు గంటల సమయం లో తమ తోటలో జాడు గడ్డి కోయడానికి వెళుతున్నానని చెప్పి వెళ్లాడని ఆరోజు ఇంటికి రాకపోవడంతో గ్రామమంతా వెతికారని తెలిపారు. 3వ తేదీన తాను బెంగుళూరులో ఉన్నానని, విజయవాడ వస్తానని ఫోన్‌లో చెప్పగా ఆ రోజు ఇంటికి వస్తాడని ఎదురు చూసినా ఈ రోజు కూడా రాకపోవడంతో ముసునూరు పోలీస్ స్టేషన్‌లో తండ్రి గంగుల సత్యనారాయణ ఫిర్యాదు చేయగా,ఎస్ ఐ యం.కుటంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సూర్యారావుపాలెంలో మాజీ ఎమ్మెల్యే పరామర్శలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని సూర్యారావు పాలెం లో గురువారం నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల యాక్సిడెంట్ లో మృతిచెందిన మార్లపూడి ప్రసాద్ చౌదరి, మేనల్లుడు ప్రేమ్, వెన్ను నొప్పితో బాధపడుతూ మంచంపై ఉన్న గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్ల ఇంద్ర వెంకటేశ్వరరావు, బైపాస్ సర్జరీ చేయించుకున్న టిడిపి సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జి కూచిపూడి వెంకట రామారావు, గుండెకు స్టంట్ వేయించుకున్న గ్రామ పెద్ద నిమ్మగడ్డ సత్యనారాయణ, కాలు ఫ్రాక్చర్ అయిన పార్టీ సీనియర్ నాయకులు ఆదాము ల కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి ఓదార్చి, తమ సహాయ సహకారాలు ఎప్పుడు కావాలన్నా ముందుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, చిట్టూరి సూర్యనారాయణ, నందిన శ్రీనివాసు, ఆచంట సాయి, నాని, మద్దుకూరి గురునాథ్, మట్ట శ్రీను, మెండే శ్రీనివాసు, నిమ్మగడ్డ సునీల్ , వాకా శీను, నల్లా ప్రకాష్, బాబి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నన్నయకు మూడు పురస్కారాలు

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థులకు ఉన్నత విద్యలో శ్రేష్ఠతను, నాణ్యతను అందించడానికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ తగిన వనరులను అందిస్తున్న ఆదికవి నన్నయ వర్సిటీకి మూడు పురస్కారాలు లభించాయని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఈ సందర్భంగా నన్నయ వర్సిటీలో గురువారం జరిగిన ఐఎస్వో ఎగ్జిట్ సమావేశాన్ని ఐక్యూ.ఎసి డైరెక్టర్ డాక్టర్ వి.పెర్సిస్ సమన్వయ సమావేశంలో విసి మాట్లాడుతూ ఐఎస్వో 50001:2018 అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణంగా ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐఎస్వో 14001:2015 అవసరాలకు అనుగుణంగా పర్యావరణ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణముగా ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐఎస్వో 22325:2020 అవసరాలకు అనుగుణంగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ను అమలు చేసిన కారణంగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికేషన్స్ లభించడం అభినందనీయమన్నారు. ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ సంస్థలకు తమ శక్తి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఎనర్జీ మేనేజ్ మరియు వారి కార్బన్ ఫుట్ ప్రింట్స్ తగ్గించుకోవడానికి సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఐక్యూ.ఎసి డైరెక్టర్ డాక్టర్.వి.పెర్సిస్, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్. ఎస్ మురళీ మోహన్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచకపాలన

విశాలాంధ్ర-దేవరపల్లి : రాష్ట్ర అరాచక పాలన కొనసాగుతుందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి బాపిరాజు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు దేవరపల్లి మండలం గాంధీనగరం గ్రామంలో గురువారం సాయంత్రం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇమ్మని సూరిబాబ ఆచంట గోపాలకృష్ణ మద్దిపాటి వీరభద్రం మద్దిపాటి సోమశేఖర్ యతనపాడు సోమశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు కోయిలమూడి చినబాబు యాగంటి సాయిబాబు నందిగం బుల్లి రాజు కరుటూరి శ్రీను సత్యనారాయణ గంట బాబ్జి బి సూర్య చక్రం జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు వెంకటరత్నం టిడిపి నాయకులు జనసైనికులు మహిళలు నియోజవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "భవిష్యత్తుకు గ్యారంటీ - బాబు ష్యూరిటీ"

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి దాట్ల సుబ్బరాజు ఆదేశానుసారం "భవిష్యత్తుకు గ్యారంటీ - బాబు ష్యూరిటీ" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం తాళ్ళరేవు మండలం గాడిమొగ గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవలస్సిన అవసరం ప్రతి కుటుంబం మీద ఉందంటూ తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే పథకాల వివరాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్‌లో ఏవిధమైన ఆదారాలు లేకుండా ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంర్చార్జి మందాల గంగ సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి సంగాడి శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు సంగాడి కామేశ్వరరావు, బిసి సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు, కామాడి మాతరాజు, బొడ్డు ప్రకాష్, చింతా వీర్రాజు, మల్లాడి గోవరాజు, సీతారామరాజు, అన్నవరం, సంగాడి పేరియ్య, సంగాడి గోవరాజు, కర్రి పేరమ్మ, దాసరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం



విశాలాంధ్ర -కైకలూరు : ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసి గ్రామీణ ప్రాంతంలోని ప్రతి కుటుంబం దగ్గరకు వైద్యులను పంపిస్తూ వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలని కైక లూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని రాచపట్నం గ్రామ సచివాలయ పరిధిలోని గోపవరం స్కూల్‌లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్షకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భత్రాజు శివాజీ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సూపర్వైజర్స్, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు

విశాలాంధ్ర - గోపాలపురం : కష్టకాలంలో పార్టీకి వెన్నంటి ఉండి శ్రమించిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఎస్ కే ఖాదర్‌వల్లి ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం కె సి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే తలారి వెంకటరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుండి ఖాదరవల్లి విశేష కృషి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సామాజిక న్యాయ స్ఫూర్తిని అనుసరించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా ఖాదరవల్లి మాట్లాడుతూ బీసీలలో భాగమైన మైనార్టీలను గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కింది అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతోపార్టీ అభివృద్ధికి, రానున్న ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ :చదువుకునే విద్యార్థులలో ఎక్కువ శాతం మంది కి వారికి తెలియ కుండానే కంటికి సంబంధించిన ఇబ్బందులు ఉంటా యని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుగానే జగనన్న కంటి వైద్య శిబిరాలను నిర్వహించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పిఎస్ఎం గర్ల్స్ హైస్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన ప్రజలు, విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాడ వాడల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు కంటి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్యామల, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, కామన నాగేశ్వరరావు, గాదిరాజు రామరాజు, గంటా సుందర్‌కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సూచిం చారు. గురువారం మండలంలోని కొండంగి గ్రామ సచివాలయం పరిధిలో స్కూల్ వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టారున్నారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, బాల కుమార్, స్నిగ్ధ, కీర్తి, ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కనకదుర్గా రాణి, ఏఎంసి వైస్ చైర్మన్ పాము. రవికుమార్ సర్పంచి తిరుమల శెట్టి. జ్యోతి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేనిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- ముసునూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని జెడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్,వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన పేర్కొన్నారు.గురువారం మండలంలోని కాట్రేనిపాడులోని పాఠశాలలో సర్పంచ్ గద్దల సుహాసిని మోహనరావు, తహశీల్దార్ దాసరి సుధ అధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సామాన్య రోగాలతో పాటు దీర్ఘకాలిక రోగాలకు వైద్యం పొందడానికి సువర్ణ ఆవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి,ఎంపిటిసి సూర్యదేవర నాగమంజుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

విశాలాంధ్ర -కైకలూరు : ఏపీ బార్ కౌన్సిల్ ఇటీవల అమలు చేసిన 20 రూపాయలు స్టాంపు నిలుపుదల చేయాలంటూ కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించారు. 20 రూపాయల స్టాంపు అమలుతో న్యాయవాదులపై తీవ్రమైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్వకేట్ వెల్ఫేర్ను వయసు పరిమితిని 50 సంవత్సరాల వరకు పెంచేలా చేసేలా సవరణ చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బార్ అసోసియేషన్లోని న్యాయవాదులందరూ నిరసనలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈనెల 11 నుండి 20 వరకు నిరవధికంగా విధులు బహిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండి రజిమున్నీ, ట్రెజరర్ జయ మంగళ గంగ, ఫణీంద్ర, లక్ష్మిలైబ్రరీ సెక్రెటరీ కె.రమాదేవి, స్పోర్ట్స్ ప్రతినిధి కే. మురళి పవన్, సీనియర్ న్యాయవాదులు ఏ. వెంకటరమణ కే.శరత్ బాబు, ఇందిరా,గంగాధర్ రావు, వెంకటేశ్వరరావు, పి.పవన్ కాంత్, డి.శివప్రసాద్, కోటయ్య రవిబాబు జయప్రకాష్ సుబ్రహ్మణ్యం, అలేఖ్య, శ్రావణి, భవాని తదితరులు పాల్గొన్నారు.